Reg. No. 1118.　　విడిపత్రిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

316475　　Founder ; K. NAGESWARA ROW

VOL 32· THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 26 5-1945 No. 46

"సాధ్యమైనంత త్వరలో భారతీయులకు ప్రయోజనకరమైన రాజకీయాధికారం"

కార్మికపక్ష లక్ష్యంగురించి లిస్టోవెల్ ప్రకటన

భారతీయులు స్వాతంత్ర్యాన్ని సాధిస్తారని లాస్కి అభిభాషణ

హెన్రిచ్ హిమ్లర్ ఆత్మహత్య
పొటాసియం సైనైడ్ తిన్నాడు

బ్రిటిష్ 2 వ సైన్య కార్యాలయం, మే 24: జర్మన్ గెస్టాపో నాయకుడు హెన్రిచ్ హిమ్లర్ నిన్నరాత్రి 11 గంటల 4 నిమిషాలకు బ్రిటిష్ 2 వ సైన్య కార్యాలయంలో ఆత్మహత్య చేసుకొన్నాడని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు.

హిమ్లర్‌ను బ్రిటిషు 2 వ సైన్య బలగాలు మే 21 న బ్రెమెన్ ... అరెస్టు చేసి, 22 న కస్టడీలోకి తీసుకొన్నాయి. ఇతడు మీసాలు తీయించుకొని, కుడి కన్నుపైన నల్లని మచ్చను వేయించుకొని హిజింజెర్ అనే పేరుతో తప్పుకు తిరుగుతున్నాడట.

నిన్నరాత్రి వైద్యపరీక్ష జరుగుతుండగా ... ... కొరికి రెండు గంటలలో ప్రాణాలు విడిచాడు. అందులో పొటాసియం సయనైడ్ ఉందని ... వాంతి చేయించి డాక్టర్లు ఓ పావుగంటసేపు యత్నాలు చేశారు గాని ప్రయోజనం లేక పోయింది. రెండు రోజులు బ్రిటిషు వారి అధీనంలో ఉన్నప్పుడు కూడా అతడు నోట్లో అంగుళం పొడుగుగల గాజు బుడ్డిని దాచి ఉంచాడు.

హిమ్లర్‌తో అరినీ అనుచరులు ... ... వీళ్లందరూ మారువేషాలతో 2 వ సైన్యం కార్యాలయానికి వచ్చినప్పుడు ఎవరూ గుర్తించలేదు. వారే తమ సంగతి చెప్పుకొన్నారు. తన పరీక్ష జరిగిన మీదట వారిని వెంటనే అరెస్టు చేయటం జరిగింది.

హిమ్లర్ మే 6 న ఫ్లెన్స్‌బర్గులో కనిపించాడు. అప్పుడే డోనిట్జ్ ఇతణ్ణి తన ప్రభుత్వంలో చేర్చుకొనలేదు. జర్మనీ పడిపోయినప్పుడు మిత్రరాజ్యాలకే దాసోహం అంటుందిగాని రష్యాకు కాదని ప్రకటించినప్పుడు ఇతని పేరు ప్రఖ్యాతికి వచ్చింది. ఆ తర్వాత ఇతడు అడుగున పడిపోయాడు.

లండన్, మే 24: మిత్రమంత్రివర్గ పతనం కారణంగా ఇండియా సహాయమంత్రి లిస్టోవెల్ ప్రభువు (కార్మికసభ్యుడు) తన పదవికి రాజీనామా ఇస్తున్నప్పటికీ, ఇండియా కార్యాలయంలో పనిముగిస్తున్నాడని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఫ్రేజర్ వైటన్ తెలియజేస్తున్నాడు. బ్రిటిషు సామ్రాజ్య ప్రభుత్వ బాధ్యతలన్నిటిలో భారత సమస్య బాధ్యత అతి ప్రధానమైనదని లిస్టోవెల్ ప్రభువు ఈ విలేఖరితో అన్నాడు.

లిస్టోవెల్ ప్రభువు అభిప్రాయాలను గురించి ఇదే విలేఖరి ఇంకా ఇలా తెలియజేస్తున్నాడు: "సాధ్యమైనంత త్వరలో కార్మికపక్షం ప్రయోజనకరమైన రాజకీయాధికారాన్ని భారతదేశానికి ఇవ్వటానికి సంకల్పించుకున్నది. క్షామంగాని, అంతర్యుద్ధంగాని సంభవించకుండానే, కార్మికపక్షం అధికారాన్ని భారతీయుల పరం చేయగలరు. భారతదేశ వ్యవహారాల ... కార్యాలయ అస్తిత్వం ... మార్చివేస్తామని కార్మిక మంత్రి ఎర్నెస్టు బెవిన్ నిన్న ప్రకటించాడు. బ్రిటనులో కార్మిక ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే భారతదేశానికి అవసరమైన రాజకీయ స్వాతంత్ర్యం ఇవ్వడానికి కార్మికపక్షంవారు నిర్ణయించిన కార్యక్రమంలో ఇదొక భాగం. దేశంలో ఏవిధమైన అంతరంగిక అశాంతి లేకుండానే, భారతదేశ కేంద్రప్రభుత్వానికీ, రాష్ట్రప్రభుత్వాలలో పనిచేసే భారతీయాధికారులకూ అధిక అధికారాలను బ్రిటిషు కార్మిక ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ఇస్తుందనే ముఖ్య విషయాలను గమనించవలసి వున్నది. ఇంకా ఇండియా కార్యాలయంలో సహాయమంత్రిగా నేను చేసిన ఏడు నెలలైంది. ఈ ఏడు మాసాలలో భారతసమస్యను ఇదివరకు కంటే ఎక్కువగా అవగాహన చేసుకోడానికి వీలైంది. భారత సమస్య బ్రిటిషు ప్రభుత్వం పరిష్కరించవలసిన అతి ప్రధానమైన సమస్య అని నా నిశ్చితాభిప్రాయం."

"భారతీయులు స్వాతంత్ర్యాన్ని సాధిస్తారు"
లాస్కి అభిభాషణ

"భారతీయులు సహకార మార్గాన్ని గాని, విప్లవ పద్ధతిని గాని అనుసరించి తమ స్వాతంత్ర్యాన్ని సాధించి తీరుతారు," అని ప్రఖ్యాత బ్రిటిషు రాజకీయ ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ హెరాల్డు లాస్కి బ్లాక్‌పూల్లో జరిగిన ఒక కార్మిక సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశాడు. ఇతని ప్రసంగంలోని మిగతా ముఖ్యవిషయాలు: ఒక వారం, రెండు వారాల వ్యవధిలో వేవెల్ ప్రభువు భారతదేశానికి తిరిగిపోతున్నాడు. భారతసమస్య విషయంలో తాను ఇక అనుసరించవలచిన విధానాన్ని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించవచ్చు. ఇలా చేయని పక్షంలో, ప్రమాదభరితమైన పరిస్థితులు ఏర్పడటానికి అవకాశం ఉన్నది. భారత సమస్య ఎడల చర్చిల్ అనుసరిస్తున్న వైఖరి మాత్రం సమంజసంగా లేదు. చర్చిల్ అవలంబిస్తున్న ఈ వైఖరివల్లనే కొంత అనుమానానికి ఆస్కారం ఏర్పడుతున్నది. ఈవిషయంలో బ్రిటను ఎడల సోవియెట్ రష్యాకు అనుమానం వున్నట్టు వార్తలు వస్తూనే ఉన్నవి. సర్ స్టాఫర్డ్ క్రిప్సు ద్వారా భారత సమస్యా పరిష్కారానికి బ్రిటిషు ప్రభుత్వంచేసిన సూచనలనుకూడా విమర్శించవలసివస్తున్నది. క్రిప్సు ప్రతిపాదనల వైఖరి ఏ విధంగా చూసినప్పటికీ సమంజసంగా వున్నట్లు నాకు కనిపించదు. తాను భారతదేశంలో 12 రోజులు మాత్రమే వుండబోతున్నాననీ, ఇష్టమైతే ఒప్పుకోండి లేకపోతే లేదనీ సర్ స్టాఫర్డు క్రిప్సు అప్పుడు ప్రకటించవలసింది కాదు, తప్పే. భారతదేశానికి సత్వర స్వాతంత్ర్యం ఇవ్వడానికి పూనుకోవాలి. తమ దేశాన్ని బ్రిటిషు అధినివేశంగా వుంచమో లేదా తర విధానంగా వుంచమో భారతీయులు తమ అభీష్టం ప్రకారం నిర్ణయించుకోవచ్చు."

ఈ సమావేశాన్ని ఇండియాలీగ్ కార్యదర్శి కృష్ణమీనన్ గారు బ్లాక్‌పూల్ నగరంలోనే ఏర్పాటు చేశారు.

ఆకెన్‌లో దొరికిన నాజీ బడిపుస్తకాలు, హిట్లరు స్వీయచరిత్రము మొదలైన పుస్తకాలు నాజీతత్వము రణశాస్త్రము బోధించేవి జర్మనీలోని ఆకెన్‌లో పాఠశాలలందు లభించినవి. నాజీల పరిపాలనలో ఇవి చెప్పేవాళ్లు. ఇప్పుడు వీటిని తీసివేస్తున్నారు. ఇంతలో డాక్టరు హైన్రిచ్ బెకర్సును జర్మనీలో నవీన విద్యాబోధ వ్యవస్థ చేయవలసిందిగా అమెరికన్ మిలిటరీ సర్కారు నియమించింది. జర్మనీలో అనేక సంవత్సరాలు విద్యా వ్యాసంగం చేసిన వేత్త బెకర్సు.

"కన్సర్వేటివ్ పార్టీ తలెత్తకుండా చేయుడమేమనపని"

కార్మికపక్ష లక్ష్యములగురించి నాయకులప్రకటన

హ్యూడాల్టన్ సూచన
(యునైటెడ్ ప్రెస్)

బ్లాక్‌పూల్, మే 25: ఈ పార్లమెంటు ఎన్నికలలో సోషలిస్టులు గెలిచినట్లయితే, సర్ స్టాఫర్డు క్రిప్సు ప్రధానస్థానాన్ని ఆక్రమించవచ్చునని హ్యూడాల్టన్ సూచిస్తున్నాడు. హ్యూడాల్టన్ వ్యాపారబోర్డు అధ్యక్షుడు ఇతడు, సర్ స్టాఫర్డు క్రిప్సు ఉభయులూ ఒకే భవనంలో సెలవుమీద ఉన్నారు.

బ్లాక్‌పూల్, మే 24: పార్లమెంటు ఎన్నికలు జరుగుటకు 5 వారాల వ్యవధి యున్నది. ఈ ఎన్నికల సందర్భంలో కార్మిక పక్షమువారు కన్సర్వేటివు పార్టీని గూర్చి తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడుచున్నారు.

ప్రొఫెసరు హెరాల్డు లాస్కిగారు స్పష్టంగా అన్నారు:— కన్సర్వేటివులతో జాయింటు మంత్రిత్వం సాగించుటన్నటికీ సాధ్యపడదు. కార్మికపక్షంలో అతితీవ్రవాదియైన అనూరిన్ బెవాన్ గారు యిలా అన్నారు.

25 సంవత్సరాల వరకు కన్సర్వేటివు పార్టీ తిరిగి తలయెత్తకుండా రూపుమాపుటకొరకే కార్మికపక్షమిప్పుడు కంకణం కట్టుకొని యున్నది. ఇంగ్లాండులో పారిశ్రామిక పునర్నిర్మాణమొకటి జరగాలి.

కార్మిక పక్షమువారు బ్లాక్‌పూలు సభలో మూడు ముఖ్యమైన కర్తవ్యములను నిర్ణయించారు.

(1) కార్మిక జనావాస సౌకర్యములు.
(2) బొగ్గుగనులు.
(3) పెద్ద పెద్ద భారిపరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించాలి.

ఈ మూడు ముఖ్యాంశములను గూర్చి ఇచట సమావేశమైన కార్మికపక్ష మహాసభలోని నాయకులు యీ క్రింది రీతిగా తమ అభిప్రాయములను వెల్లడించారు.

కార్మిక జనావాసముల నేర్పాటు చేయుటలో గత 5 సం॥ నుండియు పార్లమెంటులో ప్రతికూల పక్ష నాయకుడుగా నుండిన ఆర్థరు గ్రీను వుడ్ గారు "పరిస్థితులు చాలా అధ్వాన్నంగా నున్నవి," అన్నారు. కార్మిక జనావాసములను నిర్మించుటకు కావలసిన భూమిని సంపాదించుటలో చాలా చిక్కులున్నవనే కారణముచేత కన్సర్వేటివుపార్టీ ప్రభుత్వం ఆ పనికి పూనుకొనకుండా తప్పించుకొనుచున్నది. సభలోని మిగిలిన యుపన్యాసకులుకూడా యీ అభిప్రాయమునే బలపరుస్తూ మాటలాడిరి.

ఇంగ్లండులోని గనులలో ఉత్పత్తి వృద్ధిచేయుటకై 20 కోట్లు పౌనులు లేదా 30 కోట్లపౌనులు పెట్టుబడి పెట్టాలి. ఇంత పెట్టుబడి మొత్తమును సమకూర్చ

2 వ పేజీ చూడుడు

'ఆనాడుమాంటేగూకూడా ఇలాగే ప్రకటించాడు'

ఎర్నెస్ట్ బెవిన్ ప్రకటనపై జయకర్‌గారి నిశితవిమర్శ

బొంబై, మే 24: భారతదేశానికి దశాలవారీగా సంవత్సరం తర్వాత సంవత్సరం అధిక స్వాతంత్ర్యాధికారం ఇస్తామని ఎర్నెస్టు బెవిన్ చేసిన ప్రకటన 1917 లో మాంటేగూ చేసిన ప్రకటనమాదిరిగానే వున్నదని జయకర్ గారు వ్యాఖ్యానిస్తూ ఇలా తెలియజేస్తున్నారు.

"అధికారస్థాపనకై కార్మికపక్షం చేస్తున్న కృషి జయప్రదమవుగాక అని ఆశిస్తున్నాను, మొదటి రౌండ్ టేబుల్ సమావేశం రోజులలో సంపూర్ణ కార్మిక మంత్రివర్గం లేకపోయినప్పటికీ, కొంతమంది కార్మిక మంత్రులు పనిచేస్తుండటం నాకు తెలుసు. కొందరు ప్రముఖులతో అప్పుడు నాకు పరిచయం ఏర్పడింది. పక్షం అధికారంలోకి వచ్చినట్లయితే, భారత సమస్యకు న్యాయం జరుగుతుందనే ఆశ పొడసూపుతున్నది. చెప్పవలసిన దేమో చెప్పి భారతసమస్యను ఇంతకాలంగా ప్రతిఘటించిన ఒక బ్రిటిషుపక్షాన్ని మరొక బలమైనపక్షం ఎదిరిస్తున్నదన్న విషయమే సంతృప్తి కలిగిస్తున్నది. ఇక బెవిన్ ప్రకటనలోని వివరాలకువస్తాను. వైట్‌హాల్ అమలుపరిచే నిర్బంధాలను సడలిస్తేనే తప్ప, భారతదేశ వ్యవహారాలను ఇండియా కార్యాలయంనుంచి అధినివేశ కార్యాలయానికి మార్చినప్పటికీ ప్రయోజనం వుండదని నా అభిప్రాయం. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం దఫాలవారిగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తామని బెవిన్ చేసిన ప్రకటన నాకు నచ్చలేదు. 1917, ఆగస్టు 20 వ తారీకున మాంటేగూ చేసిన ప్రకటనకూ దానికి ఇంచుమించు ఇదేవిధంగా వున్నది. ఆనాడు మాంటేగూ ప్రకటన ఇలావున్నది: 'వివిధ ప్రభుత్వశాఖలలో నూ ఎక్కువమంది భారతీయులను చేర్చుకుంటాము. క్రమశః భారతదేశం బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించుకోడానికి వీలుగా, స్వపరిపాలనా సంస్థలను క్రమేపి అభివృద్ధి చేస్తాము." మాంటేగూ ఇచ్చిన హామీ 1917 లోనే భారతీయులను సంతృప్తి పరచలేదు. ఈరోజు పరిస్థితి, రేపు వస్తుందన్న భోజనం పెడతామన్నట్లున్నదని మాంటేగూ ప్రకటనను అందరూ ఖండించారు. భారత స్వాతంత్ర్య స్థాపనకు ప్రతిరక్షణై నిలచిన వారిపై ముఖ్యముగా దెబ్బతీయవలసి వుంది ఇప్పుడు కావలసింది. విజయంచేకూరగానే కార్మిక పక్షం, మా భవిష్యత్తు మీరు చూసుకోండనని భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించడమే కావలసింది."

బ్రిటన్ రష్యాలకు అమెరికా ప్రత్యేకప్రతినిధులు

వాషింగ్టన్, మే 23: రష్యా బ్రిటిషు ప్రభుత్వాలకు హారీహాప్కిన్సును జోసెఫ్ డేవిస్‌ను ప్రత్యేక ప్రతినిధులుగా పేర్కొంటు ఇవాళ అధ్యక్షుడు ట్రూమన్ ఏర్పాటు చేశాడు. హాప్కిన్స్ ఇవ్వాళ మాస్కో వెళ్లాడు. డేవిస్ త్వరలో లండన్ పోతాడు.

ట్రీస్టీ పరిష్కార సూచనలేదు

జూలియాకుఉభయుల అదనపు బలాలరాక

లండన్, మే 25: మార్షల్ టిటోకూ, పశ్చిమ మిత్రరాజ్యాలకూ మధ్య ఏర్పడిన తగాదా పరిష్కారమవుతుందేమోనని ఇంతకుపూర్వం అనుకున్నారటగాని, అట్లాంటి పరిష్కారం ఇప్పుడప్పుడే లభ్యమవుతుందనడానికి అవకాశం కనిపించదని రాయిటరు ప్రత్యేక విలేఖరి మన్రో తెలియజేస్తున్నాడు.

ఈ సమస్య సత్వరమే పరిష్కారమవ్వకుండవచ్చుననుకోవడం పొరపాటు అవుతుందని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు. ఒడంబడికకు కుదరబోతున్నదని ప్రచారం చేసిన వార్తలను అధికారవర్గాలవారు ధ్రువపరచడం లేదు. బ్రిటను, అమెరికాలు మార్షల్ టిటోకు తమ షరతులను అందజేసిన తర్వాత, ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవికాని, ఇదమిత్థమని ఫలితమేమీ తేలలేదు. యుగోస్లావియా తరఫున టిటో అందజేసిన ప్రతిపాదనల కారణంగా బ్రిటిషు అమెరికను ప్రభుత్వాలు తమ షరతులను పునరాలోచన చేయవలసిన అగత్యం ఏర్పడవచ్చు. వెనిషియా జూలియా ప్రాంతంలో ఇప్పటికే యుగోస్లావ్ పౌరపాలక సంస్థలు పని చేస్తున్నవి: మిత్రరాజ్య మిలిటరీ ప్రభుత్వం ఈ పౌరవర్గాలద్వారా తన బాధ్యతలను నిర్వహించాలని టిటో తెలియజేశాడనీ, సమస్యాపరిష్కారానికి ఈ షరతే పెద్ద ఆటంకంగా పరిణమించిందనీ తెలుస్తున్నది. ఐసాంజానదికి, ట్రీస్టీ గొరిజియా శ్రేణికి మధ్యవున్న భాగంలో బ్రిటిషు అమెరికన్ సేనల ప్రవేశానంతరం అనేక వున్న యుగోస్లావ్ సేనలుకూడా వచ్చి వచ్చినవి అష్టమ సైన్యంతో ఉన్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈసంఘటన 36 గం. క్రితం జరిగింది. ఆప్రాంతాన్ని మిత్రసేనలు, యుగోస్లావ్ సేనలుకూడా ఆక్రమించినవన్నమాట. మార్షల్ టిటో షరతులు పరిష్కారానికి అవకాశం ఇస్తున్నప్పటికీ, వాటిని చర్చించుచునే, వాటిలో కొన్ని మార్పులను కోరందే మిత్రరాజ్యాలు అంగీకరిస్తవని చెప్పడానికి వీల్లేదు.

ఐసాంజోనది తూర్పు భాగంలోకి మిత్రసేనలు వచ్చినందుకు యుగోస్లావ్ సేనలు సమ్మతించినవని అష్టమ సైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి లోగడ ఒక వార్త పంపాడు.

యుగోస్లావ్ సేనలు ఎంతో మనోనిబ్బరంతోనూ కట్టుబాటుతోనూ మెలుగుతున్నవట.

ట్రీస్టీలో యుగోస్లావ్ సేనల మిలిటరీ పాలన యథాతథంగా సాగుతూనే వున్నది.

జపాన్ కొత్త ఆయుధాలు

లండన్, మే 24: టోక్యో ఇవ్వాళ బాంబులవల్ల దగ్ధమౌతుండగా మైక్రొజాజీ బోర్డు అధ్యక్షుడు రాదా జపాను ఆశలన్నీ సూయిసైడ్ ప్లేన్ విమానం వాను నెయ్యాశంలోనే ఉన్నవన్నాడు. అంతకన్న మార్గంలేదు, ఇలాంటి కొత్త ఆయుధాల పరిశీలన జరుగుతున్నది అన్నాడు.

ఆస్ట్రియాలో బ్రిటిష్ మిలిటరీ ప్రభుత్వం
అలెగ్జాండర్ స్థాపించాడు

లండన్, మే 24: ఆస్ట్రియాలో మిలిటరీ ప్రభుత్వాన్ని స్థాపించడమైనది.

ఆస్ట్రియాలో తన సేనల సందర్శనాన్ని పురస్కరించుకొని మార్షల్ అలెగ్జాండర్ ఆస్ట్రియన్ ప్రజలను ఉద్దేశించి రెండు ప్రకటనలు చేశాడు.

బ్రిటిష్, అమెరికన్, రష్యన్, ఫ్రెంచి ప్రతినిధులతో మిత్రరాజ్య పాలకవర్గం ఏర్పడేవరకూ ఆస్ట్రియాలో ఈ మిలిటరీ ప్రభుత్వం పని చేస్తుంటుంది.

ప్రతిష్టంభనా పరిష్కారము
శ్రీ హరికృష్ణ మెహతాబ్ సూచన

పూరీ, మే 24: కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులను శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు నిన్న గంజాముకు బయలుదేరి వెళ్లిరి. గాంధిమహాత్ముని దర్శనార్థము వారు మహాబలేశ్వరము వెళ్ల నుద్దేశించుచున్నారు.

మంగళవారము నాడు కాంగ్రెసుపార్టీకి చెందని ఒకానొక ప్రముఖుడు మెహతాబ్ గారిని కలిసికొని మాట్లాడెను. ఒరిస్సాలో మంత్రివర్గస్థాపనము గూర్చియు, ముఖ్యముగా కాంగ్రెస్ మంత్రివర్గస్థాపనము గూర్చియు చర్చజరిగినట్లు తెలియుచున్నది. మెహతాబ్ గారు ప్రాణనాథ పట్నాయక్, ఎమ్. ఎల్. ఏ. గారితో కూడ సంప్రదించిరి. కాంగ్రెస్ కమ్యూనిస్టుల సంబంధములను గూర్చియు, కమ్యూనిస్టుల చర్యలను గూర్చియు చర్చ జరిగెనని తెలియుచున్నది.

వేవెల్ ప్రభువు లండన్ నుండి గొప్పగా చెప్పదగిన ఫలితము కలుగునని తాను ఆశించుటలేదని యిప్పటినుండి బయలుదేరి వెళ్లుటకు పూర్వము మెహతాబ్ గారు చెప్పిరి. బ్రిటిషు ప్రభుత్వమువారు అన్యాక్రాంతమైన సూచనగావించినగాని రాజకీయ ప్రతిష్టంభనము పరిష్కారమగు అవకాశము లేదు. కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు చెరసాలలో వున్నంతకాలము, కాంగ్రెస్ అక్రమ సంస్థగా వున్నంతకాలము ప్రతిష్టంభనా పరిష్కారమునకు కాంగ్రెసువారు యెట్టి సూచనా గావింతురని యెవ్వరు ఆశింప వీలులేదు అని మెహతాబ్ గారనిరి. (అ. ప్రె.)

బేరూట్‌లో సమ్మె తిరిగి ప్రారంభం

బేరూట్, మే 24: లెబనాన్ ప్రభుత్వ నిర్ణయం ఫలితంగా రెండు రోజుల క్రితం ఆగిపోయిన సమ్మె ఇక్కడ తిరిగి ప్రారంభమైంది.

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ పూర్ణిమ
1945 సం॥ మే 26 శనివారం
శని పూర్ణిమ పూర్తి విశా ప 1-20 వర్జ్యం సా 5-50 ము 7-34 వ.

శు॥ పూర్ణిమ మే 27 ఆదివారం
ఆ॥ పూ ఉ 6-51 అనూ ప 8-31 వర్జ్యం రా 9-31 ము 11-14 వ.



ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ శు॥ పూర్ణిమ
శనివారము

సామ్రాజ్యాభిమానం

పారిశ్రామికులు తమ ప్రత్యర్థుల అక్కరలను మించి, కార్మికులకు బహుతక్కువ వేతనము నిచ్చి చవుకగా, సరుకును తయారుచేసి ఆ అదనపు ఉత్పత్తిని లాభసాటిగా అమ్ముకొనుటకు అనుకూలమైన విక్రయశాలలను సంపాదించుటకు తలపడిన తోలిరోజులనుండి సామ్రాజ్యములూ, వలస దేశములూ అంటూ ప్రపంచములో ...

నిరుద్యోగసమస్యను పరిష్కరించుకొనుటకూ, నష్టదాయకమగు కార్మికపోటీని నివారించు కొనుటకూ వలసలు అంత అవసరమే.

స్వేచ్ఛావాణిజ్యములో నిలబడగల శక్తి ఉన్ననాడే సామ్రాజ్యాభిమానమునకు, ప్రత్యేకవ్యాపార రక్షణ విధానమునకు స్వస్తిచెప్పవచ్చును. అంతటిశక్తి వర్తమానములో బ్రిటన్‌కు లేదని బెవిన్‌కూ తెలుసును. కనుకనే "ప్రపంచమంతటనూ దిగుమతి సరుకులకు లేవు సుంకములను తగ్గిస్తూ ఉన్న యెడలను, అధినివేశాలు బ్రిటనుతో సన్నిహితంగా ఉంటే యెడలనూ బ్రిటిషు సామ్రాజ్య దేశాల సరుకులకు ప్రత్యేకాభిమానం చూపకుండ, సుంకముల రేట్లలో అవసరమైన మార్పులను చేయవీలు కాదు. అలా కానిపక్షములో సుంకనిర్ణయముల విషయములో సామ్రాజ్యాభిమానం యథావిధిగా వర్తిస్తూనే ఉండాలి" అని హెచ్చరించినారు. ... "ఇంపో - బ్రిటిషు" ఒడంబడికలు కున్నా తావులేదు.

ప్రతిపక్ష కార్మికపక్షం భారత స్వాతంత్ర్యం

భారత రాజ్యాంగం
సర్ జఫరుల్లా సూచనలు

సర్దార్ పటేలు
స్వంతవైద్యుని సలహా పుచ్చుకొనక కోర్టు నిరాకరింపబడినది

తాత్కాలిక జర్మన్ ప్రభుత్వం
రద్దుచేస్తూ మిత్రసర్వసేనాని ఉత్తరువు
అడ్మిరల్ డొనిట్జ్ ప్రభృతులు అందరూ యుద్ధ ఖైదీలు

ఫ్లెన్స్‌బర్గు, మే 23:

కార్మికపక్ష లక్ష్యం

(1 వ పేజీ తరువాయి)

అక్రమిత జర్మనీలో జర్మను ప్రభుత్వం
అమెరికా సైనికాధికారుల పెత్తనంకింద సాగుతుంది

నాయకత్రయ సమావేశం
స్టాలిన్‌కు చర్చిల్, ట్రూమన్ల కబురు

డెయిలీ హెరాల్డు వ్యాఖ్య

'భారతసమస్యే ఎన్నికలలో ప్రధానాంశం కావాలి'
ప్రముఖుల అభిప్రాయం

భారత జాతీయ వాదుల విజ్ఞప్తి

"అమెరికాతో ఒకరితో పోటీచేస్తే మంచిది"

చర్చిలుగారి కొత్తమంత్రివర్గం
రెండు రోజుల వ్యవధి కావాలి
క్రొత్త ఎన్నికలలో రాబోయే కార్మికపక్షు మంత్రివర్గం

లండను, మే 24: చర్చిలుగారు కొత్త మంత్రివర్గమును రెండు రోజుల వ్యవధిలో ఏర్పాటు చేయబూను కొన్నారు అందువల్ల అంతవరకు అనగా యీ రెండు రోజులు కూడా యిదివరకున్న మంత్రులే వ్యవహరిస్తూ ఉండవలసినదని చర్చిలుగారు కోరిరి. కార్మికపక్ష మంత్రులు యీ రెండు రోజుల పాటు తమ పదవులలో ఉండి పనిచేయుటకు అభ్యంతరం లేదన్నారు.

కార్మికపక్ష మంత్రి వర్గం

కృష్ణాపుష్కరాలు
జులై 17 మొదలు 28 వరకు

బెజవాడ సబ్‌కలెక్టర్ ప్రకటన

కృష్ణా పుష్కరాలు జులై 17 మొదలు 28 వరకు జరుగునని బెజవాడ సబ్ కలెక్టరు ఇలా వ్రాస్తున్నారు: పుష్కరాలు జూన్ 20 న ప్రారంభం కావలెనని [illegible] ప్రవేశించే సమయము పుష్కరకాలమని [illegible]. [illegible] పంచాంగకర్తలు [illegible]. దీన్నిబట్టి జులై 21 న పుష్కరాలు ప్రారంభమని తెలుస్తున్నది. కనుక పుష్కరోత్సవాలు జులై 17 లగాయతు 28 వరకు జరుగును. [illegible] పుష్కరసంఘం వారు సబ్‌కలెక్టరు అధ్యక్షతన సమావేశమై ఇదేవిధంగా నిర్ణయించారు. పుష్కరస్నానం ఏర్పాట్లుచేసే పని ప్రభుత్వంవారు ఈ సంఘంమీద పెట్టారు.

పత్రికా - పుస్తక ప్రదర్శనము

బెజవాడ, మే 22: చల్లపల్లి రంగారావుగారు ఇలా వ్రాస్తున్నారు:

కృష్ణానది పుష్కరాల సందర్భములో బెజవాడ "సుధ" పత్రికా కార్యాలయములో ఆంధ్రదేశ న్యూస్ సర్వీసువారి ఆధ్వర్యాన భారతదేశపు వార్తా పత్రికలు, పుస్తకములు మొదలైన వాని ప్రదర్శనము జరపడానికి ఏర్పాటుచేయబడినది. కాబట్టి పత్రికాధిపతులు, గ్రంథకారులు పుస్తక ప్రకాశకులూ అందరూ ఈ ప్రదర్శనమునకు తోడ్పడవలెనని ఆహ్వానసంఘమువారు కోరుతున్నారు.

అమృతలూరు కొట్లాటకేసు

29 మందిమీద దావాదాఖలైనది

తెనాలి, మే 23 : అమృతలూరు కొట్లాట సందర్భమున పోలీసువారు దెబ్బలు తిన్నవారి అర్జీలను విచారించి డెప్యూటీ కలెక్టరువద్ద 16 మంది కమ్యూనిస్టుల పైనను 13 మంది కాంగ్రెసువారిపైనను దావా దాఖలుచేశారు. కేసు వాయిదాపడింది.

ఇండియన్ పీనల్‌కోడ్ 147, 148, 323, 324, 325 సెక్షన్ల ప్రకారం అమృతలూరు [illegible] గ్రామ వాస్తవ్యులైన ఈ 16 మంది కమ్యూనిస్టులపైన కేసు పెట్టారు: కొత్తపల్లి వేంకటరత్నం; [illegible] సుబ్బారావు; [illegible] నారాయణ; [illegible] సూర్యనారాయణ, కొత్త వెంకటరత్నం, [illegible] చినఅమ్మయ్య, మల్లిపెద్ది రామకృష్ణయ్య, [illegible] వెంకయ్య, [illegible] కోటయ్య, గోగినేని వేంకటసుబ్బయ్య, కొత్తపల్లి నాగేశ్వరరావు, [illegible] వేంకటేశ్వరరావు, [illegible] బసవపున్నారెడ్డి, కొలుసు వేంకటబసవయ్య, సంకర సుందరరావు, పరుచూరి వెంకట్రామయ్య గారలు.

ఐ. పి. కోడ్ 147, 323 సెక్షన్ల ప్రకారం అమృతలూరు వాస్తవ్యులైన ఈ 13 మంది కాంగ్రెసువారిపైన కేసు పెట్టారు. కొత్త రామమూర్తి, పరుచూరి వెంకట సుబ్బయ్య, కొత్తపల్లి బుచ్చి కోటయ్య, [illegible] రాములు, పరుచూరి [illegible] నారాయణ, [illegible] నాగ [illegible], [illegible] అంజయ్య, [illegible] బసవయ్య, [illegible] సింగులు, [illegible] శివయ్య, పరుచూరి సుబ్బయ్య, లాం [illegible]యంతయ్య గార్లు.

విశ్వవిద్యాలయ స్థితి

జె. గోపాలరెడ్డిగారి హెచ్చరిక

నిడుబ్రోలు, మే 21: ఆంధ్ర విశ్వవిద్యాలయంవల్ల ఆంధ్రులకు మేలుకలుగక బాగా కేవలం [illegible] మైనదని బెజవాడ గోపాలరెడ్డిగారు [illegible] విద్యాలయంలో మాట్లాడుతూ చెప్పారు. విద్యాలయం ఏర్పడింది మొదలు ఇంతవరకూ నడిచిన చరిత్రను ప్రస్తావిస్తూ ఆంధ్రదేశంలో [illegible] కాంగ్రెసువారు వచ్చారు. విశ్వవిద్యాలయం [illegible] తెచ్చి [illegible] విశ్వవిద్యాలయంలో చేర్చి, [illegible] ఆంధ్రుల ఐక్యతను నిలుపవలెనని శ్రీ రెడ్డిగారు హెచ్చరించి చెప్పారు.

సభలు

[illegible] మే 28, 29 లలో శ్రీ [illegible] చంద్రశేఖరగారి అధ్యక్షతన [illegible] దక్షిణ భారత [illegible] జరుగుతుంది. శ్రీ [illegible] విద్యార్థులు ప్రారంభిస్తారు. [illegible] గారు సభాధ్యక్షత చేస్తారు.

ఎలిమెంటరీ టీచర్-మేనేజర్స్ సభ

రాజమండ్రి, మే 22: ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీ టీచర్స్-మేనేజర్స్ [illegible] 10 [illegible] హైస్కూలులో [illegible] అధ్యక్షతన జరిగింది. [illegible] గారి అధ్యక్షతన, [illegible] సుబ్బారావుగారు కార్యదర్శిగా ఎన్నికలు జరిగినవి. [illegible] గోదావరి జిల్లాలో [illegible].

తుంగభద్రా ప్రాజెక్టు
జూన్ నెలలో దిగువకాలువ పని ప్రారంభం

హాస్పేట, మే 22 : తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణంకొరకు నియమితులైన ప్రత్యేకోద్యోగుల విభాగంలో, సూపరింటెండింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు, పదిమంది [illegible] సివిల్ ఆఫీసరులు, సుబ్బయినిండింగ్ [illegible] నియమింపబడినారు, జూన్ నెలలో దిగువకాలువను ప్రారంభించుమని [illegible] హాస్పేటల మధ్య భాగమును ఏక కాలంలో త్రవ్వించుటకు [illegible] తెలుస్తున్నది. (స్వ. వి.)

ఫలసాయంపన్ను వద్దు

భీమవరం, మే 21 : తణుకు తాలూకా రైతు మహాసభ ఈ 16 న [illegible] అధ్యక్షతను సమావేశం అయింది. జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారి అధ్యక్షతను ఈ 17 న ఆచంట మొదలయిన గ్రామాల్లో రైతు సభలు జరిగినవి. ఆ సభల్లో ఇలా తీర్మానించారు. విపరీత నిలువలతో బడ్జెట్టు ఉన్నప్పటికీ ప్రజాప్రాతినిధ్యం లేని కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుకు వృత్తి భంగం కలిగించే ఫలసాయం పన్ను ను వేయబూనడం న్యాయ విరుద్ధం, ప్రజాభిప్రాయానికి విరుద్ధం అనీ, భూమి సిస్తులు పెంచి ఎంతో కాలం కాక ముందే మళ్లీ ఈ కొత్త భారాన్ని రైతు నెత్తిన పెట్టి సేద్య పద్ధతికి మోసం అనీ, అభిప్రాయపడుతూ విపరీతముగా రేట్లు పెరిగిపోయి దేశంలో ఏ మూల నుంచినా అలజడి ప్రబలి ఉన్న యీ సమయములో ఈ పన్నును ప్రవేశపెట్టడానికి సభవారలు అసమ్మతిని వెలిబుచ్చారు. సమష్టి వ్యవసాయ పద్ధతి యీ పన్ను అర్థరహితలుతుందనీయిటువంటి అక్రమచర్యను విరమించ మనీకోరారు.

చేనేత వైజ్ఞానిక సభ

నిడుబ్రోలు, మే 19: తెనాలి తాలూకా చేనేత సంఘ వైజ్ఞానిక మహాసభ శ్రీజొన్నాదుల వేంకటేశ్వర్లు గారి అధ్యక్షతను 17 న జరిగింది. అక్కల కోటయ్యగారు సభ ప్రారంభిస్తూ పూర్వ కృత్తులు రానురాను ఏ స్థితికి వచ్చిందీ వివరించి చెప్పారు. జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు సింహావలోకనం చేసి స్వాతంత్ర్యోద్యమానికి అందరూ తోడ్పడవలసిన అవసరం వక్కాణించారు.

చేనేత ప్రదర్శనం

నిడుబ్రోలు, మే 18: చేనేత వస్తుప్రదర్శనసభ నిన్న చేబ్రోలులో అనరాతి రంగనాయకులుగారి అధ్యక్షతన జరిగింది. పెండెం వెంకట్రాములుగారు ప్రదర్శనం ప్రారంభిస్తూ చేనేత పుట్టుపూర్వోత్తరాలు వివరించారు. చేబ్రోలు పూర్వచరిత్రను తెలుపుతూ యుద్ధానంతరం సంభవించే స్థితినిగూర్చి అధ్యక్షుడు మాట్లాడారు.

మన విద్యావిధానం

తెల్లాడు మే 22 : సోవియట్ మిత్రమండలి పక్షాన, మండలి అధ్యక్షుడు బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన సభజరిగింది. ములుమూడి నారాయణరావుగారు సోవియట్ విద్యావిధానం గురించి ఉపన్యసించారు. విద్యాప్రణాళికలన్నీ బాగా ఆలోచించి మనవిధానం ఏర్పాటుచేసుకోవలెనని సభాధ్యక్షులు చెప్పారు.

వేలూరి హైస్కూలు

తిరుపతి, మే 20 : తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ నిన్న వారణాసి సభానాథరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనది. వేలూరుదేవస్థానం హిందూ హైస్కూలులో కొన్ని వసుపాయాలు చేయాలని వచ్చిన మహజరును విచారించిపోయి తనికీ చేసివచ్చిన అధ్యక్షుని నివేదికను ఆమోదిస్తూ అందలి శిఫారసులను కమిటీవారు నెల్లించవలెనని తీర్మానించారు. కేసు సొమ్ము కలకులు రద్దుచేసే విషయము, తిరుపతికొండలో దేవస్థానపు మంగలి షాపుపెట్టే విషయము వాయిదా వేశారు.

గస్తీలో పోలీసు ప్రాణహాని

రాజమండ్రి, మే 19: మొన్నరాత్రి పుష్కరం రేవువద్ద టీ దుకాణం వద్దగా సి. ఎచ్. సూర్యారావు అనే పోలీసుకు నెత్తిమీద పోటైన దెబ్బలుతగిలి నిన్న ఉదయం ఆస్పత్రిలో మరణించాడు.

ఒకరోజు, మరొక పోలీసు ఆనసూయం లో గస్తీ తిరుగుతూ వైపు [illegible] నంబాయి అనుమానాస్పద బాత్ర కొందికి [illegible] ఒకన్ని పట్టుకొని పోలీసు స్టేషన్‌కు [illegible] వెద్దకర్రతో సూర్యారావు నెత్తిన వసిపిన కొట్టాడని తెలుస్తున్నది. కొంగకేసు సుబ్బయ్య ను పోలీసువారు అరెస్టుచేశారు.

పాఠశాలలకు విరాళం

నందికల్లు, మే 20 : [illegible] కొత్త ధనంగాల [illegible] శ్రీ జొన్నలి [illegible] గారు (పన్నెవారి [illegible] తాలూకా [illegible]) పదివేల ఒక్క [illegible] విరాళం ఇచ్చినారు. పాఠశాల కమిటీవారు [illegible] హైస్కూలు [illegible] జూనియరులలో ప్రారంభించుటకు విద్యాశాఖాధికారి అంగీకరించారు.

వార్తావళి

మద్రాస్ సర్జన్ జనరల్ 16 రేడియో [illegible] ఆస్పత్రులు చూశారు. (స్వ. వి.)

తిరుపతి దేవస్థానం స్పెషల్ ఎంజినీర్ ఏ. నాగేశ్వరయ్యగారు రాజీనామానిచ్చి [illegible] లో తిరుపతి స్వీకరించబోతున్నారు. (స్వ. వి.)

కెంప్డిమ్బాయుల్లోని శ్రీ నాగేశ్వర గ్రంథాలయమునకు ఆంధ్ర యువజనసంఘంవారు ఈ 19 న నాటకం ఆడి, వచ్చిన 850 రూపాయలు సమర్పించారు.

అవనిగడ్డ (కృష్ణ)లోని బాలసరస్వతీ పుస్తక భాండాగారం 22 వ వార్షికోత్సవం మే 17 న కొనాలి శివరామకృష్ణారావుగారి అధ్యక్షతన జరిగింది. బాలసరస్వతీ నాట్యమండలివారు కనకతార నాటకం ప్రదర్శించారు. (స్వ. వి.)

మచిలీపట్నంలో వారం రోజులవరకు చక్కెరకు మరీ కాటకం ఏర్పడింది. (స్వ. వి.)

నంద్యాలనుంచి కర్నూలుకు దొంగతనంగా 18 కట్టెలమిల్లు నూలు ఎనుమతి అవుతూండగా కర్నూలుజిల్లా కెకోప్స్ యిల్ కంట్రోలు ఆఫీసరు స్వాధీనపరము కొన్నారు. (స్వ. వి.)

నంద్యాల కోఆపరేటివ్ టౌన్ బ్యాంకి సభ్యుల సమావేశం యర్రా. నరసింహాచార్యులవారి అధ్యక్షతను జరిగింది. డాక్టర్ మోచ్. ఫిదాహుసేన్‌సాహెబుగారిని, అధ్యక్షులుగాను, శ్రీ తాళ్ళ వెంకటసుబ్బయ్యశెట్టిగారిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు. (స్వ. వి.)

గాయక ప్రకాశిక

కళాభిజ్ఞులు వారివారి సంగీత నాట్యకళా జీవితము సంగ్రహములను పంపగోరుచు పసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రి గారు (భారతకళా సదనం, మోపిదేవి, కృష్ణ) ఇలా వ్రాస్తున్నారు. నట ప్రకాశిక ద్వితీయ భాగమునూడా గాయక ప్రకాశికతో ప్రచురింపబడును. ఇందు తెలుగుదేశపు గాయకులు, వాద్య పోషకుల ప్రశంస యుండును.

చుట్టల పన్ను

కాకినాడ, మే 20: చుట్టల పనివారల సాధారణ సమావేశం నేడు సి. కె. రావుగారి అధ్యక్షతన జరిగింది.

సెంట్రల్ ఎక్సైజ్ శాఖవారు పొగాకు చట్టం ప్రకారం చుట్టలకు పన్ను విధించినందున కార్మికులు ఉపయోగించే చుట్టలకుకూడ హాని కలుగుతున్నది గనుక స్టాంప్ డ్యూటీ నూటికి 1-4-0 పైన అమ్మే చుట్టలకే పన్ను విధించాలనీ, ప్రస్తుతం నూటికి 0-12-0 ఖరీదుగలవాటికి పన్ను రద్దుచేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అనంతపురం కాలేజీలో విద్యార్థులను ఎక్కువగా చేర్చుకోవాలి

కర్నూలు, మే 22 : అనంతపురంలోని దత్తమండల కళాశాలలో ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకోనేందుకు ఆందోళన చేయడానికిగాను ఈ 17 న కే. రామచంద్రరావుగారి అధ్యక్షతను సభజరిగింది. కే. కోనేరురావు, పి. నీలకంఠరావు, బి. బాలకృష్ణగార్లు ఉపన్యసించారు. అనంతపురం కళాశాలలో ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకోనటకు ఉత్తర్వులు చేయ కోరుతూ హైకో గ్రాన్సెలరుకూ, విద్యాశాఖాధికారులకూ మహజరు పంప తీర్మానించారు. ఆ కళాశాలలో బి. ఏ. తరగతులకు గణితశాస్త్రం బోధించాలని, బి. కాం. ఆనర్సు తరగతులుకూడా ప్రారంభించాలనీ తీర్మానించారు.

అగ్నిప్రమాదం

వేటపాలెంలో మే 22 : నిట్ట మధ్యాహ్నం పేదవారి ఇండ్లు ఆరు దహనమైనవి. తిరుగ మూలే నూనె మంచి ఇంటికి అంటుకున్నట్లు తెలుస్తున్నది. ఆ ఇంట్లో 5 సం వత్సరముల బిడ్డను పక్కనపెట్టుకొని నిద్రిస్తున్న గర్భిణిస్త్రీకి మేలుకొని ఎంత యత్నించినప్పటికీ బయటకురాలేక బిడ్డనైనా రక్షించుకోవలెనని పొట్టకింద పెట్టుకొని బోర్లపడినది. ఇంతలో ఇల్లుకూలినది. తల్లి పూర్తిగా కాలినది. బిడ్డ అంతగా కాలలేదు. ఇరువురును మరణించారు అని సామేమ రంగయ్యగారు వేటపాలెంనుంచి వ్రాస్తున్నారు.

శ్రీకాకుళంలో ఈ 21 న 7, 8 పూరిళ్లు కాలిపోయినవి. (స్వ. వి.)

ఏలూరుకాలేజి

ఏలూరు, మే 20: కాలేజీ సహాయార్థం ప్రభాత్ థియేటర్స్‌వారు 'కాళిదాసు' నాటకాన్ని నిన్న ప్రదర్శించారు. 10 వేలు వసూలు అయినవి.

రాష్ట్రి స్వాస్థ్యం

మే 5 తో అంతమైన వారంలో కలరా, మశూచి, ప్లేగువ్యాధులవల్ల 170 మంది మరణించారు. కలరా ముఖ్యంగా తూర్పు గోదావరిజిల్లాలోను, మశూచి [illegible], [illegible] కోయంబత్తూరు [illegible] ప్రబలియున్నవి.

వ్యాధి	సోకినవారు	చావులు
కలరా	125	57
మశూచి	599	109
ప్లేగు	12	4

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

నగరంలో సినిమాలు

'పాగ్లీ దునియా'

రంజిత్ వారి 'పాగ్లీ దునియా' ఫిలిం నిన్నటినుంచీ సాగర్ లో ప్రదర్శిత మౌతున్నది. ముంతాజ్ శాంతి, మోతీలాల్, షేక్ ముఖ్తార్ ప్రధాన పాత్రలు ధరించారు. కథా, దర్శకత్వం ఆస్పీ. ముంతాజ్ శాంతి తన ఆటలతోనూ, మోతీలాల్ తన నటనతోనూ ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేస్తారు.

పరస్—"సావిత్రి" (తమిళం)
వెల్లింగ్టన్—"మహాకవి కర్ణ"
గెయిటీ—"బాలనాగమ్మ" (తెలుగు)
స్టార్—"దాసి"
పారగన్—"భాగ్యలక్ష్మి" (తెలుగు)
ప్రభాత్—"చాంద్"
బ్రాడ్వే—"మారిదాస్"
క్రౌన్—"శాలివాహన్"
సినిమా సెంట్రల్—"పంచామృతం"
సెలెక్టు—"రామరాజ్యం"

ఇంగ్లీషు ఫిలింలు

Casino—'Tampico'
Minerva—'Some where I will Find you'
New Elphinstone—'Ice capades revbe'
New Globe—'Follow the Boys'
Roxy—'The Mummey's Ghost'

ఇన్ఫర్మేషన్ ఫిలింస్‌వారి కొత్త ఫిలింలు

ఇన్ఫర్మేషన్ ఫిలింస్ వారు కింపటి ఆదివారంనాడు సాగర్ టాకీస్ లో తమ కొత్త ఫిలింలను కొన్నిటిని పత్రికా ప్రతినిధులకూ, ఫిలిం వ్యాపారస్థులకూ ప్రదర్శించారు. ... [illegible]

... గోలో అమలులోఉన్న వ్యవసాయ పద్ధతులను చూపించారు.

'స్వర్గసీమ' విడుదల శరదృతువులో....

వాహినీ వారి 'స్వర్గసీమ' శరదృతువులో విడుదల కావచ్చునని అనధికార వార్త. శరదృతువులో తెలుగుసీమ కూడా 'స్వర్గసీమ' గానే ఉంటుంది. కనక అది శుభసూచకమనే చెప్పాలి.

'మాయలోకం' గొప్ప సంగీత ఫిలిం

డైరెక్టర్ రామబ్రహ్మంగారు కొందరు మిత్రులకు 'మాయలోకం' రష్షెస్ చూపించారు. లోగడే అనుకొన్నట్టు 'మాయలోకం' గొప్ప సంగీతఫిలిం. ప్రేమికులు కన్నాంబా, శాంతకుమారీ, రాజమ్మా, కమలాదేవి తమ కమనీయ గానసుధారస ధారలలో తెలుగువారికీ, తమిళ మిత్రులకూ కూడా రేనియిస్తారనటంలో అత్యుక్తి ఏమీ లేదు.

గోవిందరాజుల వారిసటనా ప్రాగల్భ్యం ఈ ఫిలింలో కొత్త ఎన్నులకు చేరం దివచ్చును.

మదరాసు రేడియో

మే 27 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30; మ॥ 2-10 టి. కే. ఆరావముదన్ ఉ॥ 9.0 పూంపావై. (తమిళటాకీ నాటకం) మ॥ 1.0 రా॥ 8.0 అనసూయాదేవి, సీతాదేవి మ॥ 2.30 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి మ॥ 8.0 పి. సుందరం సా॥ 4.30 పిల్లలకై ప్రసారం. సా॥ 5.30 రా॥ 8.45 సి. వి. ధనలక్ష్మి (ఫిడేలు) రా॥ 10.0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2.5 సా॥ 7.30 తెలుగులో వార్తలు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 రా॥ 8.45 టి. యన్. శివసుబ్రహ్మణ్యపిళ్ల సా॥ 6.0 రా॥ 8.0 సి. ఆర్. శారద (వీణ) రా॥ 10.0 రికార్డులు.

ముస్తాబు సరుకుల ధరల తగ్గింపు

జులై నుంచి అమలు

మద్రాసు, మే 22: ఇండియా గవర్న్మెంటువారి సివిల్ సప్లయిస్ కంట్రోలరు ఈమధ్య బొంబాయిలో జరిగిన ముస్తాబు సరుకులవారి సమావేశములో ముస్తాబు సరుకులు విరివిగా సరఫరా అవుతున్నందువల్ల మిగ్నా యితర వస్తువుల ధరలు క్రమంగా తగ్గింపుచేయవలెననే పద్ధతివల్ల మిగ్నా ముస్తాబు సరుకుల ధరలు తగ్గించటానికి నిర్ణయము చేసినారు.

ముస్తాబు సరుకు రకాలను ... 40 నుంచి 50 వరకున్నూ ముస్తాబు సరుకులకు ... 30 నుంచి 40 వరకున్నూ ... 150 నుంచి 100 వరకున్నూ తగ్గించుకోవలెను. ఈ మాదిరి తగ్గింపులతో నిర్ణయముచేసిన ఆ సూవస్తువుల ధరల పట్టీలు త్వరలోనే వెలువడుతవి. ఈ తగ్గింపుధరలు 1945 వ సంవత్సరము 1 వ జులైనుంచీ అమలులోకి వస్తవి.

ఉల్లిపాయల పంపకం

రాష్ట్రం, సింహళ ప్రజల సౌకర్యార్థం ఉల్లిపాయల పంపకానికి కొన్ని ఏర్పాటులు నిర్ణయించారు. సింహళం ఎగుమతి చెయ్యటానికి మధుర, రామ్నాడు, తిరునల్వేలి, తిరుచినాపల్లి, కోయంబత్తూరు జిల్లాలవాళ్లు మాత్రమే ఎగుమతి చెయ్యాలి. ... [illegible]

గుప్తా కుటుంబనిధి

... రూ 15,000 చేరినందున వసూళ్లు నిలుపుదల చేస్తున్నామనీ, వసూలు చేసినవారి వద్ద మిగిలిన సొమ్ము ఆంధ్రబ్యాంకులో ... కోరుచున్నామనీ. ప్రజలు సహాయం చేసినందుకు కృతజ్ఞత తెలుపుతూ, పేర్లు పత్రికల్లో ప్రచురించగలమన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, మే 25:

వేరుశెనగ; (531 పౌ॥ దా॥ 1-కి ఎప్పుడో గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో ఆఫీసు వెం 60-0-0 వేరుశెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం 140-0-0 ఎప్పుడెల్లర్ (సేర్పటాక్సుతో సహా)ను. 145-0-0 146-0-0 ఆంధ్రాయమూనె 38 పౌనుగల దబ్బా 1-కి ప్రాతిపదిక. కొబ్బరికాయలు (సిరోమరకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0, 105-0-0: ఆముదము (మిల్ డెలివరి) ఎప్పుడు పెల్లర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి (చిల్లరధర) 51-4-0 మెల్టా బంగారు తులం 76 0-0. సీమవెండి తులము 100-కి (రెడీ) 133-0-0 తులం వెండి 1-కి 1-5-6.

నూలుధరలు

మధురమిల్లు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్లు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొఠారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కార్బిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మే 24:

న్యూయార్కు దూది: జులై 22.94/ 22 94 అక్టోబరు 22.46 /22.46 డిసెంబరు 22.36 / 22.36 జనవరి 22.33 / 22 33 మార్చి 22.30 / 22.30 మే 22.23 / 22.23 జులై 22.02 / 22.02 అక్టోబరు — — డిసెంబరు ... ...

మిడ్లింగ్ పోటడు	23.39
జులై (గరిష్ఠధర)	22.52
(కనిష్ఠధర)	22 44

అక్టోబరు వాయిదా ధరలు

వేటిపార్లరంభం వెం	22 44
చివ్వ ..	22.40
నేడు ముగింపు వెం	22.46
చివ్వ ..	22 42